# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 38 పేజీలు - 6 బుధవారం 01 జనవరి 2025


## మండలి సమావేశం జరపకపోవడం బాధాకరం

### - సింం రేవంత్ రెడ్డికి మధుసూధనాచారి లేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్31:** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపే క్రమంలో మండలి సమావేశం ఏర్పాటు చేయకపోవడం విచారకరమని తెలుపుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బహిరంగ లేఖ రాశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు శాసన మండలిని సమావేశపరచక పోవడం భాధాకరమని మధుసూదనాచారి తన లేఖలో పేర్కొన్నారు. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని ఆయన తెలిపారు. ఇది తన అభిప్రాయం కాదు శాసనమండలి హృదయ వేదన అని మధుసూదనాచారి పేర్కొన్నారు. శాసన మండలిని చిన్న చూపు చూడటం తగదు. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు అని రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదనాచారి సూచించారు.

## సమిష్టి కృషితో వికసిత భారత్

### ● కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 31:** నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ



### ● రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ ● యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం ● సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ


**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్31:** తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో వివరాలు 2లో

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్31:** న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది. **అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్...** డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారు జామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ



### ● తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయెద్దు ● మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్31:** ఫార్ములా–ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా – ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు వివరాలు 2లో

# ఏటా ఫీజుల పెంపుతో విద్యార్థులపై భారం

### ● ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం అజమాయిషీ
### ● విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్31:** ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుందని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఏడాది ఫీజు పెంచులను కోవడం సమంజసం కాదన్నారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని, ప్రభుత్వానికి తాము సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు. మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదని ఆకునూరి మురళీ పేర్కొన్నారు. 'ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి. ఈ విషయమై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాం. ప్రైవేట్ విద్యా సంస్థలను స్ట్రీమ్ లైన్ చేయాలని వివరాలు 2లో

## భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

### ● ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్31:** హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్31:** ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని కేసీఆర్ ఆకాంక్షించారు. కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులు, కష్ట సుఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో తమ జీవితాలను చకదిద్దుకోవాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

## పట్నం నరేందర్‌రెడ్డికి నోటీసులు




## రవాణా శాఖలో సంస్కరణలు తెచ్చాం

● ఈవీ, స్క్రాప్ పాలసీల అమలు

● ఉచిత బస్సు ప్రయాణంతో మహిళా సాధికారత

● రూ.4,225 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం రికార్డు

● మంత్రి పొన్నం ప్రభాకర్



# ల్యాబ్‌లో పనిచేస్తున్న ఉద్యోగిపై కత్తితో దాడి

**తొలి అక్షరం/పెద్దపల్లి, డిసెంబర్ 31:** పెద్దపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తులు, తల్వార్‌లతో రెచ్చిపోయాడు. కంప్యూటర్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగిపై కత్తి, తల్వార్‌తో విచక్షణారహితంగా దాడి చేశాడు. విద్యార్థులు చూస్తుండగానే ఈ ఘటన జరిగింది. భయంతో విద్యార్థులు పరుగులు పెట్టారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఉద్యోగిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితుడిని శ్రీనివాస్‌గా గుర్తించారు. శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# పట్నం నరేందర్‌రెడ్డికి నోటీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 31:** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొంరాస్‌పేట పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ నేత శేఖర్‌పై రోటిబండ తండావాసులు దాడి చేసిన ఘటనలో జనవరి 2న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే రోటిబండ తండా ఘటనలో పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టు షరతులతో కూడి బెయిల్ ఇచ్చింది. అయితే బెయిల్‌పై ఉండి కూడా షరతులను ఉల్లంఘిస్తూ ప్రెస్ మీట్ పెట్టారని బొంరాస్‌పేట పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎల్లుండి విచారణకు రావాలని మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు పంపించారు.

# ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# ఏటా ఫీజుల పెంపుతో విద్యార్థులపై భారం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసంబద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఒక స్కూల్లో అప్లికేషన్ ఫీజు రూ.4,500గా ఉంది. స్కూల్స్ సేల్స్ యాక్టివిటీ నుండి పూర్తిగా బయటకు రావాలి. ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసుకుంటుంది. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలి' అని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. 'మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో కొన్ని మంచి అంశాలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలని అనుకోవడం సమంజసం కాదు. స్కూల్లోకి ఎఫ్డీఐలు కూడా వస్తున్నాయి. కేంద్రనికి లేక రాస్తాము. స్కూల్లను కేటగిరీలుగా విభజిస్తాం. ఒక వారంలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తాము' అని విద్యా కమిషన్ ఛైర్మన్ తెలిపారు.



# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

# పులల సంచారంతో గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు

**తొలి అక్షరం/నిర్మల్, డిసెంబర్ 31:** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్‌ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.



### ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్-మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్లబీట్ పరిధిలోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాండూరు మండలం నీలాయిపల్లి సమీపంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయిగూడ గ్రామ శివారులోని ఉచ్చమల్లవాగుతోపాటు సమీప పంటచేలల్లో మేకలకాపరులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి

- రైతులను రాబందుల్లా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 31:** అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# కొత్త సంవత్సరం రోజున కెటిఆర్‌ను బాధ పెట్టవద్దు:మంత్రి కోమటిరెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 31:** ఫార్ములా ఈ-కార్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. తీర్పు ఇచ్చేంత వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దని ఎద్దేవా చేశారు. న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయనివ్వాలని చెప్పారు.ఒక రెండు రోజులు ఎంజాయ్ చేయనిద్దామని, జనవరి 3, 4 తేదీల్లో కేటీఆర్ గురించి చూద్దామని వ్యాఖ్యానించారు. నల్గొండ జిల్లా ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ అని కోమటిరెడ్డి చెప్పారు. 4 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్ట్ నీరు ఇస్తుందని అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పని చేయరని, కాంట్రాక్టర్లు పని చేయకపోతే మంత్రికి చెప్పాలని సూచించారు. అధికారులు సీరియస్ గా పని చేస్తే ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేయవచ్చని చెప్పారు. ఎస్ఎల్బీసీ ఒక వరల్ వండర్ అని, ఇది పూర్తయితే ప్రపంచమంతా వచ్చి చూస్తుందన్నారు.

# జనవరి 2 నుంచి టెట్ పరీక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 31:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిజి టెట్) 2024 పరీక్షలు గురువారం(జనవరి 2) నుంచి ప్రారంభం కానున్నాయి. 17 జిల్లాల్లో 92 పరీక్షా కేంద్రాలలో కంప్యూటర్ బేస్డ్ విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. గురువారం నుంచి పది రోజుల పాటు 20 సెషన్లలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు టిజి టెట్ చైర్మన్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఇవిఎన్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు రెండో సెషన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు తొలి సెషన్‌కు ఉదయం 7.30 గంటలకు, రెండో సెషన్‌కు 12.30 గంటలకు అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రెండోసారి నిర్వహిస్తున్న టెట్ పరీక్షకు మొత్తం 2,75,773 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పేపర్ 1కు 94,327 దరఖాస్తులు రాగా, పేపర్ 2కు 1,81,426 దరఖాస్తులు వచ్చాయి. ఏమైనా సమస్యలు ఉంటే అభ్యర్థులు 7032901383, 9000756178,7075088812, 7075 028881, 7075028882, 7075028885 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# కిమ్స్‌లో బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన మంత్రి సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 31:** సంధ్యా థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క మంగళవారం పరామర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీతో కలిసి కిమ్స్ ఆసుపత్రిని ఆమె సందర్శించి శ్రీతేజ్ కి చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని చూసి భావోద్వేగానికి లోనైనా మంత్రి సీతక్క శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క సినిమా రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మరణించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడిందని,వెంటిలేటర్ చికిత్స నుంచి శ్రీతేజ్ బయటకి వచ్చాడని అన్నారు. శ్రీతేజ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించి శ్రీతేజ్ కు అందుతున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. శ్రీతేజ్ త్వరగా కోలుకుని బయటికి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. డాక్టర్లు స్పెషల్ కేర్ తీసుకొని మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించామని తెలిపారు. శ్రీతేజ్ సంతోషంగా బయటికి వస్తాడు అన్న నమ్మకం ఉందని అన్నారు. శ్రీ తేజ్ ప్రాణాలను కాపాడేందుకు ఇటు ప్రభుత్వంచ, అటు డాక్టర్లు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకుంటాడన్న ఆశతో ఉన్నామని పేర్కొన్నారు.

# రవాణా శాఖలో సంస్కరణలు తెచ్చాం

- ఈవీ, స్క్రాప్ పాలసీల అమలు
- ఉచిత బస్సు ప్రయాణంతో మహిళా సాధికారత
- రూ.4,225 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం రికార్డు
- మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 31:** రవాణా శాఖ 2024లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి, అన్ని రంగాల్లో విజయం సాధించినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈవీ పాలసీ అమలుతో ఇప్పటి వరకు 8,497 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. రిజిస్టర్డ్ వెహికల్స్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్, ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారుల 4,577 డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేసినట్టు తెలిపారు. ఉచిత బస్సు పథకంలో ఇప్పటి వరకు 125.50 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.4,225 కోట్ల రవాణా ఖర్చులను ఆదా చేసుకున్నట్టు వెల్లడించారు. ఏడాదిలో 1,389 కొత్త బస్సులను అందుబాటులోకి తెచ్చినట్టు మంత్రి తెలిపారు. 113 ఏఎంవీఐ ఉద్యోగాల్లో 97 మందికి, టీఎస్ఎల్‌పీఆర్‌బీ ద్వారా 63 ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 54 మందికి నియామకపత్రాలు అందించినట్టు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 8,04,255 వాహనాలు టీజీలో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు తెలిపారు.

### నేటి నుంచి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

జనవరి 1 నుంచి 31వరకు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రవాణాశాఖ, ఆర్టీసీ అధికారులతో మంగళవారం జూమ్ యాప్ ద్వారా సమావేశమయ్యారు. విద్యార్థులతో అవగాహన ర్యాలీలు, ట్రైనింగ్ క్లాస్‌లు,

## 2025లో దేశ ప్రజలందరికీ మంచి జరగాలి


● టీవైజే ఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్31:** ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,దేశ ప్రజలందరికీ 2025 సంవత్సరంలో మంచి జరగాలని,సుఖశాంతులతో జీవించాలని టీవైజే ఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు ఆకాంక్షించారు.

## ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

● ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్31:** ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,దేశ ప్రజలందరికీ 2025 సంవత్సరంలో ప్రతి ఏడాదిలా కాకుండా కొత్త అనుభవాలు,ఒక కొత్త పాఠాలను నింపాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025 తెలియజేశారు.

## HAPPY NEW YEAR 2025



May this new year bring you happiness, success and fulfillment.May all your dreams and aspirations come true and may you be surrounded by love,joy,and prosperity. Wishing you a year filled with laughter,adventure and making unforgettable memories...To All of my Telangana youth Journalist federation members,My friends relatives and our State all political leaders and bureaucrats may run this year lovely and joy from PV Prabhaker Rao chambers committee Chairman TYJF and Dr.Jithender Rao Thanugula senior Journalist.TYJF President.

## జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

● మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), డిసెంబర్31:** మహబూబాబాద్ జిల్లా ప్రజలు,యువత శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ కోరారు.జిల్లా ప్రజలు,యువత ప్రమాదాల బారిన పడకుండా చూడడం పోలీస్ వారి బాధ్యత.ప్రజలు పోలీసు వారి సూచనలు పాటిస్తూ ఇన్సిడెంట్ ఫ్రీఆక్సిడెంట్ ఫ్రీ గా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సంధ్భంగా జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

● హన్మకొండ ఏసిపి జితేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్31:** జీవితంలో జయాలు అపజయాలు అనేవి సహజ జీవితం అంటేనే ఒక పోరాటం అలాంటి జీవితంలో కొత్త సంవత్సరంలో మీరు తలపెట్టిన ప్రతి పనిలోనూ విజయం సాధించాలని కోరుకుంటూ తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలం దరికీ హన్మకొండ ఏసిపి జితేందర్ రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నర్సంపేట ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

● నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్31:** నిన్నటి వరకు నేర్చుకున్నాం రేపటికి ఆలోచించి లక్ష్యాలను సాధిద్దాం అని నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్.ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,నర్సంపేట ప్రజలందరికీ ఏసిపి కిరణ్ కుమార్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

● ప్రముఖ డాక్టర్ నాళీన్ చౌదరి




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్31:**ఆంగ్ల నూతన సంవత్సరం 2025 లోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హన్మకొండ ప్రముఖ వైద్యులు డాక్టర్ నాళీన్ చౌదరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాది కొత్త ఆశలు,కొత్త కోరికలు,కొత్త లక్ష్యాలు,కొత్త ఆశయాలు,కొత్త నిర్ణయాలతో ఉత్సాహంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.


## ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

● గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్, హెచ్ఓడి ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్31:**నూతన సంవత్సరంలో ప్రజలు, విద్యార్థులు కొత్త లక్ష్యాలు ఎంచుకుని అభివృద్ధిపథాన నడావాలని రాజన్న సిరిసిల్ల గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్,హెచ్ఓడి,ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.ఈ సంధ్భంగా తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు



● డాక్టర్ రమేష్ కుమార్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్31:**కొత్త ఏడాదిలో శ్రామికులు, కర్షకులు, ఉద్యోగులు, మహిళలు,వృద్ధులు,పిల్లలు,విద్యార్థులు, రైతులకు తదితర అన్ని వర్గాల ప్రజలు ఆయుర్ ఆరోగ్య, సుఖశాంతులతో జీవించాలని డాక్టర్ రమేష్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సంధ్భంగా తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు, రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


## తొలి అక్షరం పాఠకులకు రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు



● అనువంశిక ఆయుర్వేద వైద్యుడు,తొలి అక్షరం ఎడిటర్ డాక్టర్ పస్తం సైదులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్31:**తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, ప్రభుత్వ-ప్రైవేటు ఉద్యోగస్తులకు,ప్రజాసంఘాల యువజన నాయకులకు, ప్రజాప్రతినిధులకు,స్వచ్ఛంద సేవా సంస్థ అధినేతలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## జ్యువెలరీ వ్యాపారులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



● ప్రముఖ వ్యాపారవేత్త బి.వైకుంఠం (బాలాజీ జ్యువెలర్స్)

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),31:**తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,జ్యువెలరీ వ్యాపా రులకు, ప్రజలకు ప్రముఖ వ్యాపారవేత్త బి.వైకుంఠం (బాలాజీ జ్యువెల ర్స్) ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

# పత్తి నాయక్ తండాను గ్రామపంచాయతీగా కొనసాగించాలి

**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 31:** అమీనాబాద్ పాత గ్రామపంచాయతీలో విలీనం చేయడానికి మేము ఒప్పుకోవడం లేదు ఎలాంటి అంగీకారాన్ని తెలుపలేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను గ్రామపంచాయతీలు చేయాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం మా తండా ను పత్తి నాయక్ తండాగా గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడమైనది.గ్రామపంచాయతీగా ఏర్పడిన తర్వాత మేము స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి మా తండాలో మా రాజ్యం పేరుతో పరిపాలన కొనసాగిస్తున్నాము మా తండా సమగ్ర అభివృద్ధికి తండావాసులు అందరం ఏకమై ఐక్యమత్యంతో అభివృద్ధి చేసుకుంటున్నాము .రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మా తండాలో జరుగుతున్నవి మాకు అంతర్గత సిసి రోడ్లతో పాటు పల్లె ప్రకృతి వనం స్మశాన వాటిక అనేక ప్రత్యేక వసతులతో కూడిన గ్రామపంచాయతీగా మా తండా ప్రజలకు పరిపాలన సౌలభ్యంతో



ఏర్పడింది గత ఐదు సంవత్సరాలుగా మా తండా గ్రామపంచాయతీగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మాకు అనేక రకాల సౌకర్యాలను అభివృద్ధిని అందించింది కావున మేము పత్తి నాయక్ తండ గ్రామపంచాయతీ గానే కొనసాగుతాము మేము పాత గ్రామపంచాయతీ అమీనాబాద్ లో కలపడానికి ఎలాంటి అంగీకారాన్ని తెలపడం లేదు.అధికారులు కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం మా గ్రామాన్ని విలీనం చేస్తున్నట్టు తీర్మానాలు ప్రకటనలు చేస్తున్నారు దీనితో మా గ్రామ ప్రజలకు తండావాసులకు ఎలాంటి సంబంధం లేదు అని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి..!!

- **టీపిటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్...**

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 31:** ఉపాధ్యాయుల ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని టి పి టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉపాద్యాయులు,విద్యాశాఖలో పనిచేస్తున్న ఎస్ ఎస్ ఎ ఉద్యోగులు చేస్తున్న సమ్మె పై స్పందిస్తూ,సంగ శ్రీనివాస్ తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ,ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై కేజీబీవీలకు పంపవద్దని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయి నెల గడుస్తున్న సర్వే విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నేటి వరకు రెమ్యునరేషన్ చెల్లించకపోవడం శోచనీయమన్నారు. అట్టి ఉపాధ్యాయులకు నిధులు వెంటనే విడుదల చేసి సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాలు గా ఎస్ ఎస్ ఎ ఉద్యోగులు అత్యంత ఒత్తిడితో,అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గురుకుల ఉపాధ్యాయులతో సమాన వేతనం అందించాలనే డిమాండ్లతో 20 రోజులుగా నిరవధిక నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా వారి స్థానలలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తూ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ ద్వారా నియమించడం సరికాదని అన్నారు. ఎస్ ఎస్ ఎ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం తప్ప, ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ఫలితం ఉండదని వెంటనే ఎస్ ఎస్ ఎ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం వారి సమ్మెను విరమింపచేసే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు,ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి తప్ప జాప్యం చేయడంలో ఆంతర్యం మేమిటో తెల్పులాని ఈ సందర్భంగా వెల్లడించారు.



# ముందస్తుగా నూతన సంవత్సర వేడుకల్లో విజ్ఞాన భారతి విద్యాలయం



**తొలిఅక్షరం/పర్వతగిరి, డిసెంబర్ 31:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని విజ్ఞాన భారతి విద్యాలయంలో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజ్ఞాన భారతి విద్యాలయం కరస్పాండెంట్ ప్రిన్సిపల్ అక్కినేపల్లి రజిత- సతీష్ కుమార్ మాట్లాడుతూ పాత సంవత్సరంలో ఉన్నటువంటి అనుభవాలను అనుభవించినటువంటి విజయ,అపజేయాలను రంగరిస్తూమరో కొత్త అనుభూతితో, అనుభవంతో కొత్త సంవత్సరంలో కొత్త అనుభూతులతో కొత్త విధి విధానాలతో భవిష్యత్ తరాన్ని కొనసాగించే విద్యార్థిని, విద్యార్థులకు మెసేజ్ ఇవ్వడంతో పాటు భవిష్యత్ తరాలలో కొనసాగించే కార్యకలాపాలను, విద్యా విధానాన్ని భవిష్యత్ తరాలలో కొనసాగించే విధంగా ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థి అనుభవాలను కొనసాగిస్తూ భవిష్యత్ తరాల్లో ఏమైనా కొత్త సంవత్సరంలో అయిన విద్యార్థి యొక్క బహుతవ్యాన్ని నిర్ణయించుకోవాలని చెప్పి ముఖ్యంగా 10వ,తరగతి విద్యార్థిని,విద్యార్థులు కష్టపడి ఫలితాలను రాబాట్టాలని చెప్పి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్కృతిక కార్యక్రమాలు అలరించడం జరిగింది, కొత్త సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి ప్రతి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులను ప్రోత్సహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ం

# వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్31:** తెలంగాణ రాష్ట్ర తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు,యువతీ యువకులకు, ఉద్యోగులకు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలియజేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ....పాత వ్యసనాలను విడిచిపెట్టి నూతన ఆశయాలు లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలనీ అన్నారు.అప్పుడే జీవితంలో వెలుగులు పూస్తాయనీ అన్నారు.ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సంతోషమైన జీవితం వేరు అర్థవంతమైన జీవితం వేరు అని అన్నారు.క్షణికమైన సంతోషం కోసం అర్థవంతమైన జీవితాన్ని ఆగం చేసుకోవద్దనీ సూచించారు.క్షణికమైన సంతోషం కోసం డ్రగ్స్ బారిన పడకండి అని హెచ్చరించారు. దుర్మార్గమైన డ్రగ్స్ ను ధ్వంసం చేద్దాం ఆరోగ్య తెలంగాణ ను నిర్మించుకుందాం అని పిలుపునిచ్చారు.విలువలతో కూడుకున్న జీవిత లక్ష్యంతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని మీ అన్నగా, తమ్ముడిగా మనసారా కోరుకుంటున్నాను అని అభిప్రాయపడ్డారు.మద్యం సేవించి వాహనాలు నడపకండి అని కోరారు.వేగంతో ప్రయాణాలు చేసి ప్రమాదాలను కొని తెచ్చుకోకండి అని అన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రం కోసం అందరం ప్రతిన భూనుదాం అని అన్నారు.

# విద్యార్థి పోరాటాల కేరాఫ్ అడ్రస్ ఎస్ఎఫ్ఐ

- **ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ వేడుకలు షాద్ నగర్ పట్టణంలోని ప్రతిభ కాలేజీలో నిర్వహించడం జరిగింది**
- **జెండా ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్31:** విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు... మంగళవారం రోజున ప్రతిభ కాలేజీలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి శ్రీకాంత్ హాజరై స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు సుమయిర్ మరియు నాయకులు ముకీద్ షైబాజ్ విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.








## కృష్ణవేణి ఉన్న పాఠశాలలో నూతన సంవత్సరం వేడుకలు

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్31:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్న పాఠశాల భాగ్యనగర్ కాలనీలో నేడు పాఠశాల ఆవరణలో గాంధీ నూతన సంవత్సర సందర్భంగా విద్యార్థులు ఆనంద ఉత్సాలతో ఘనంగా ఒకరోజు ముందుగానే జరుపుకున్నారు వేడుకలను. ఇందులో పాఠశాలను విద్యార్థులు తరగతుల వారీగా వివిధ రకాలైన నృత్యాలు ప్రదర్శిచారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అందరికీ నూతన సంవత్సర సందర్భంగా తగు బహుమతులు ఇచ్చి వారిని సత్కరించారు. వచ్చే సంవత్సరం అంతా మంచే జరగాలని 2025 మరచిపోలేని విధంగా ఉండాలని, ఎన్నో తీపి గుర్తులు ఉండాలని ఆశా భావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘ అధ్యక్షుడిగా రమేష్

**తొలి అక్షరం/కోరుట్ల డిసెంబర్ 31:** నాయి బ్రాహ్మణ సేవ సహకార సం ఘం ఎన్నికలలో ముత్యాల రమేష్ ఘన విజయం సాధించారు.రమేష్ గతం లో కూడా ఎనిమిది సంవత్స రాలుగా అధ్యక్ష పదవిలో ఉండడం జరిగింది.ఇప్పుడు మళ్లీ ఆరు సం వత్సరాల తర్వాత మళ్లీ అధ్యక్షు లుగా గెలుపొందడం జరిగింది.వా రు మాట్లాడుతూ నా విజయానికి కృషి చేసిన మా సంఘ సభ్యులం దరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలి యజేస్తున్నానని మీరు నాపై ఉంచి న నమ్మకాన్ని నిలబెట్టుకోని సం ఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా నని వారు అన్నారు.

## ఆత్మీయ కలయిక...

**తొలి అక్షరం/షామీర్ పేట్:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షామీర్పేట్ లో మల్కాజ్గిరి ఎంపీని ఈటెల రాజేందర్ ను వారి నివాసం లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి.

## సివిల్ సప్లయి హమాలీవర్కర్స్ యూనియన్ కార్మికులతో సమావేశం: అదనపు కలెక్టర్

**తొలి అక్షరం/ఆదిలాబాద్:** ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లయి హమాలీ వర్కర్స్ యూనియన్ కార్మికులతో ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మంగళవారం సమావేశం నిర్వహించారు. సివిల్ సప్లై కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమ్మె విరమించాలని సూచించారు. సివిల్ సప్లయి హమాలీ కార్మికుల పెరిగిన రెట్లకు సంబంధించిన జీవో అమలు చేసే వరకు సమ్మె కొనసాగుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ పేర్కొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం

**తొలి అక్షరం/మంథని:** రాష్ట్ర దేవాదాయ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి పదవి విరమణ పొందిన మంథనికి చెందిన బెజ్జాల రవి కిరణ్ ను మంథని ఎండోమెంట్ మేనేజర్ రాజ్ కుమార్ స్థానిక శ్రీమహాలక్ష్మి ఆలయ ఆవరణలో మంగళవారం సన్మానించారు. విధి నిర్వహణలో రవికిరణ్ పై పై అధికారులు,సహోద్యోగులు, భక్తులతో సమన్వయంగా వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. రవి కిరణ్ మాట్లాడుతూ పైఅధికారులు తన తోటి ఉద్యోగులు,భక్తులు అందరూ తన నిర్వహణలో సహకరించిన మూలంగానే తాను సమర్థవంతంగా పనిచేయగలిగేనని ఇందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్,శర్మ, భక్తులు పాల్గొన్నారు.



# పై అధికారుల పైరవీలు..డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు

**• ఎఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ డిమాండ్ • విద్యార్థులకు తప్పని ఇబ్బందులు స్పందన లేని అధికారులు • మాతృభాష బోధించకపోతే పాఠాలు ఎలా అర్థం అవుతుంది? • సబ్జెక్టు టీచర్ లేక విద్యార్థులకు తప్పని ఇబ్బందులు • డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయురాలు తిరిగి రావాలి • విద్యార్థులు,విద్యార్థి సంఘాల డిమాండ్**

**తొలి అక్షరం/జిల్లేడు చౌదరిగూడ, డిసెంబర్31:** అన్ని సబ్జెక్టులు రోజు చెబితేనే విద్యార్థులకు అర్థం అయ్యేది తక్కువ అలాంటిది,ఒక సబ్జెక్టు టీచర్ లేకుంటే,అందులోను మన మాతృభాష తెలుగు బోధించకపోతే ఏం అర్థం అవుతుంది? పరీక్షలలో ఉత్తీర్ణులవుతారు. అసలే ఈ మధ్యన తెలుగు పరీక్షలో తప్పుతున్న(ఫెయిల్)ఎక్కువ అవుతున్నారు...విద్యార్థి సంఘం



ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ నియోజకవర్గం నాయకులు పాఠశాలను సందర్శించి, విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలిపిన వివరాల ప్రకారం... జిల్లేడు చౌదరి గూడెం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 వరకు మొత్తం 356 మంది విద్యార్థులు ఉన్నారు.కానీ,తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల కోరిక మేరకు గుర్రంపల్లి పాఠశాల నుండి వారానికోసారి వచ్చి తెలుగు సబ్జెక్టు బోధించి వెళ్తున్నారని, తద్వారా పాఠలు జరగక ఇబ్బందులకు గురైతున్నామని విద్యార్థులు,విద్యార్థి సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయురాలు తిరిగి రావాలి**

సబ్జెక్టు బోధించే వాళ్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న దానిపై విద్యార్థి సంఘం నాయకులు, మీడియా,సంబంధిత ఉపాధ్యాయులను సమాచారం అడగగా,,, డిప్యూటీషన్ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు పై అధికారుల పైరవీలతో విషయంలో జిల్లా కాకుండా స్టేట్ నుండి పంపినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సబ్జెక్టు టీచర్ లేకుంటే విద్యార్థుల పరిస్థితి ఏంటని మీడియా ద్వారా ఆకాష్ నాయక్ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా డిప్యూటీషన్ వెళ్లిన తెలుగు టీచర్ ను తిరిగి ఇదే పాఠశాలకు వచ్చేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు..లేనిచో విద్యార్థులతో, తల్లిదండ్రులతో కలిసి మండల కేంద్రంలో ధర్నా చేయడం జరుగుతుందని ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ నియోజకవర్గం నాయకులు హెచ్చరిస్తున్నారు.మరి సంబంధిత అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో అని ఆవేదన వ్యక్తం చేశారు.

# వైకుంఠములో భగవత్ రూపము ఎలా ఉంటుందని చెప్పిన గోదదేవీ

**• సముద్రాల శతగోపాచార్యులు తిరుప్పావై అనుగ్రహ భాషణము**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్31:** నర్సంపేట శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో దనుర్మాసోత్సవాల సందర్బంగా హనుమకొండ వాస్తవ్యులు ఉభయ వేదంత పండితులు సముద్రాల శటగోపాచార్యులు దైవజ్ఞ బీరుదాంకితులు వారి ప్రవచనములు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుప్పావై విశేషమైన 16వ రోజు పాశురము నాయగనాయ్ నిన్ నన్దగోపనుడైయ అని చెపుతు భక్తులచే అనిపించి అందరకును నాయకుడై యున్న నందగోపుని భవనమును కాపాడు భవనపాలకా అని గొప్ప పాటలతో కూడిన తిరుప్పావై పాశురాలు విష్ణుచిత్తుల వారి పెంపకం లో భగవత్ భక్తి కలిగి భగవంతుణ్ణి కృష్ణ భగవానుని సంతోష పెట్టిన ఆండాల్ గోదాదేవీ అద్భుతమైనా భావనలు ప్రతి పద్యములో మనవాలికి తెలిపిన అమ్మవారు ఇట్టి ధనుర్మాసములో అందరూ దీక్షలో ఉండి సాత్విక ఆచారాముతో ఉదయత్ పూర్వమే శ్రీ కృష్ణున్ని పూజధికాలు పల పుష్పాలా తొ పాశురాలు పఠించి అనుసందించి ఆచరించాలని కుటుంబము క్షేమము కోసమై భగవత్ భక్తి మార్గంలో ఉండాలని చెప్పిన గొప్ప ఆల్వారు స్థానం కలిగిన శ్రీ ఆండల్ తల్లి అని చెప్పారు. తోలుత ఆలయ అర్చకులు ముడుంబై రామానూజా చార్య ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర. జగన్మోహన్ రెడ్డి పూలమాల శాలువా సత్కారముతో ప్రారంభం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వెంశెట్టి.శ్రీనివాస్, రవీందర్ గుప్త, ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు శ్రీవిద్య రూపావతి,రేణుక లక్ష్మీ,కల్పన పారాయణ భక్తులు లక్ష్మీ,శారదా,



సంధ్య కవిత నీరజ పావని సావిత్రి సుకన్య హరిత పద్మ శిరీష వినోదో తదితరులు పాల్గొని కార్యక్రమం దిగ్విజయంగ పూర్తి ఐనది.తీర్ధ ప్రసాద వితరనతో కార్యక్రమం ముగింపు చేశారు.

# ప్రజాభిష్టమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**• 6 నెలల పాలనలో నిరూపించాం • మాటలు కాదు చేతల ప్రభుత్వమే ఎన్డీఏ ప్రభుత్వ ఘనత • మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట • రాయలసీమను అన్ని రంగాలలో అగ్ర భాగాన నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం • కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చారిత్రాత్మకం • రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిఎన్ఎండి ఫరూక్**

**తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్ 31:** ఐదేళ్ల జగన్ అరాచక పాలనపై తీవ్రమైన విరక్తి, వ్యతిరేకతతో వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి కూటమి ప్రభుత్వానికి ఏ ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలు తిరుగులేని మెజార్టీతో పట్టం కట్టారో అందుకు అనుగుణంగా ప్రజాభిష్టం మేరకే కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్రా న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. 2025 ఆంగ్లనామ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి ఫరూక్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించారు.మాటలు కాదు చేతల ప్రభుత్వమే ఎన్డీఏ ప్రభుత్వ ఘనత అని సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు.ఆంధ్ర రాష్ట్ర తొలి రాజధాని, రాయలసీమ ప్రాంత ముఖద్వారం కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ను ఏర్పాటుకు శాసనసభ,శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసి గౌరవ రాష్ట్ర హైకోర్టు ద్వారా కేంద్రానికి పంపడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.రాయలసీమను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలుపుతామన్న సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీకి కట్టుబడి అధికారంలోకి వచ్చిన 6 నెలల వ్యవధిలోనే హైకోర్టు బెంచ్ ని కర్నూల్ లో ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ లో ఆమోదముద్ర వేసిన వెంటనే శాసనసభ,శాసనమండలిలో కూడా తీర్మానంను ప్రవేశపెట్టి ఆమోదించడం రాయలసీమ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం జరిగిందన్నారు.హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై తీర్మానాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా రాయలసీమ వాసిగా, స్థానికునిగా రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హోదాలో శాసనసభ, శాసనమండలి లో ప్రవేశపెట్టడం,2024 సంవత్సరం తనకు మర్చిపోలేని జ్ఞాపకాన్ని మిగిల్చిందని ఫరూక్ పేర్కొన్నారు.**మూడు రాజధానుల పేరుతో దగా దగా...** 2014-2019 టిడిపి ప్రభుత్వం హయాంలో కర్నూల్ లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ,2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మూడు రాజధానులు,కర్నూల్ ను న్యాయ రాజధాని అంటూ ప్రగల్భాలు పలికి రాయలసీమ ప్రాంత ప్రజలను మభ్య పెట్టారని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు.ఐదేళ్ల లో గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, 30 ఏళ్లు వెనక్కి నెట్టిందని విమర్శించారు.ఏపీలో అన్ని రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించి అరాచక పాలన సాగించిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనిని విమర్శించారుటిడిపి ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను కక్ష సాధింపుతో ప్రజా వేదికను కూల్చడం నుంచి రివర్స్ టెండర్రింగ్ పేరుతో పనులన్నింటినీ నిలిపివేసి, వేధింపుల రాజకీయాలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడిందని ధ్వజమెత్తారుచరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వం పై, విరక్తితో కూటమికి రాష్ట్ర ప్రజలంతా తిరుగులేని మెజార్టీ ఇచ్చి, జగన్ పార్టీకి కేవలం 11 సీట్లను ఇచ్చి రాష్ట్ర ప్రజానీకం తిరుగులేని విధంగా ఓటుతో బుద్ధి చెప్పి సాగనంపారని అన్నారుఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా, అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు.ఐదేళ్ల గత ప్రభుత్వ పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తో 6 నెలల్లోనే రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పనకు చర్యలు, విద్యా వైద్య రంగాల అభివృద్ధి, మైనార్టీల సంక్షేమం, రాష్ట్రంలోని అన్ని కులాల సంక్షేమమే లక్ష్యంగా, పాలనాపరమైన విధానంలో కూటమి ప్రభుత్వం బడ్జెట్లో నిధులను కేటాయించడం జరిగింది అన్నారు.ఐదేళ్ల అరాచక పాలనలో రాష్ట్రం నుండి వెళ్లిపోయిన పెట్టుబడిదారులు, పారిశ్రామిక దిగ్గజ సంస్థలన్నీ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనపై నమ్మకంతో తిరిగి ఏపీ లోకి క్యూ కట్టడం ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనం అని మంత్రి



ఫరూక్ పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమం పూర్తిగా నేల చూపులు చూసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనారిటీల సంక్షేమానికి తిరిగి జీవం పోయడం జరిగిందని పేర్కొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టిన పథకాలకు కూడా వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయని కారణంగా ఏపీకి తీవ్ర నష్టం చేకూరిందని , దీన్ని సరిదిద్దేందుకు కేంద్రం నుంచి తిరిగి నిధులను రప్పించుకునేందుకు రాష్ట్రం తరపున వాటాలను కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళికాబద్ధంగా విడుదల చేయడం జరుగుతున్నదని అన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ప్రతినెల మొదటి తేదీన నే ఉద్యోగులకు జీతాలు చెల్లింపులు, పింఛన్ దారులకు ఇంటింటికి వెళ్లి నగదు రూపంలో ఇవ్వడం, ఎవరైనా ఒక నెల, రెండో నెల పింఛన్ తీసుకోలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ.. ఒకేసారి మూడు నెలల పింఛన్ తీసుకునే విధంగా పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ0 మార్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మైనార్టీ వర్గాల సంక్షేమానికి బడ్జెట్లో రూ. 4300 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు.రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన రీతిలో కృషి చేస్తున్నదని అన్నారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే ప్రజల మనసులను చూరగొంటూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుంటే కొందరు జీర్ణించుకోలేక పనిగట్టుకుని విమర్శలు చేస్తుండటం వారి అవివేకానికి నిదర్శనమని, రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.


## వ్యాపారులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**• డి.నాగ కిషన్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్31:** తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,జిల్లా ప్రజలకు,ప్రముఖ వ్యాపారవేత్తలకు డి.నాగ కిషన్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

## వ్యాపారులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**• గిరిధర్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్31:** ఈ సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆనందాన్ని, కొత్త లక్ష్యాలను,కొత్త విజయాలను అనేక కొత్త స్ఫూర్తిని తీసుకురావాలనీ కోరుకుంటూ...తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,జిల్లా ప్రజలకు,ప్రముఖ వ్యాపారవేత్తలకు గిరిధర్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

## వ్యాపారులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**• రాజేందర్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్31:** ఈ సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటూ... తొలి అక్షరం తెలుగు దినపత్రిక పాఠకులకు,జిల్లా ప్రజలకు,ప్రముఖ వ్యాపారవేత్తలకు రాజేందర్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

## అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు



**• తొర్రూర్ ఎస్సై జి.ఉపేందర్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ) డిసెంబర్31:** నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... క్షేత్రస్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు,సౌండ్ సిస్టంను వినియోగించవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన సీపీ సుధీర్ బాబు ఐపిఎస్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్31:** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ మంగళవారం పదవీ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సైఆర్ లచ్చిరాం,స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి.కృష్ణ లను సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ ఎల్బి నగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు.పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని అన్నారు.ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని సూచించారు.పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని కోరారు.వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పదవీ విరమణ పొందే అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా పదవీ విరమణ పొందిన లచ్చిరాం కి తక్షణమే పెన్షన్ సౌకర్యం మంజూరు చేయడం పట్ల లచ్చిరాం సంతోషంతో సిపి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో డీసీపీ అడ్మిన్ ఇందిర,డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్,డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి,ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ నాయుడు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ కె.రాజేందర్ రెడ్డి 73వ జన్మదిన వేడుకలు

- పేపర్ బాయ్స్‌కి షట్టర్స్ పంపిణీ కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ తమ్మెర లక్ష్మీ నరసింహ రావు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ) డిసెంబర్31:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ చాటర్ ప్రెసిడెంట్ పూర్వపు జిల్లా గవర్నర్ చీఫ్ అడ్వైజర్ లయన్ డాక్టర్ కె.రాజేందర్ రెడ్డి 73వ జన్మదిన వేడుకల సందర్భంగా లైన్స్ క్లబ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ అధ్యక్షులు పద్మం యాదగిరి ఆధ్వర్యంలో ఎల్బైఆర్ గార్డెన్ రోడ్డులో మంగళవారంపేపర్ బాయ్స్ కి షట్టర్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ తమ్మెర లక్ష్మీ నరసింహ రావుమాట్లాడుతూ...ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.భగవంతుడు ఆశీస్సులు ఎప్పుడూ ఎల్లవేళలా ఉండాలని భగవంతుని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డబ్ల్యూసి జిల్లా కోఆర్డినేటర్ వేలూరి శారద,డిస్ట్రిక్ అడిషనల్ సెక్రటరీ రేవూరి వెంకన్న,లైన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ కోశాధికారి తల్లాడ హీరాధర్, చాటర్ ప్రెసిడెంట్ కందగట్ల సోమశేఖర్,రేవూరి శ్రీధర్,సభ్యులు బిజ్జాల సోమయ్య,కూరపాటి శ్రీనాథ్,ప్రజాపతి ప్రకాష్,ప్రజాపతి తగరం ఆడెపు స్వామి,కూరపాటి సోమయ్య,గుండాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# భికు నాయక్ సేవలు మరువలేనిది: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 31:** ఉమ్మడి వెలికట్ట మాజీ ఎంపీటీసీ, పెద్ద మంగ్య తండా నాయకులు జాటోత్ భికు నాయక్ సేవలు మరువలేనివని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. భికు నాయక్ మొదటి వర్ధంతి సందర్భంగా పెద్ద మంగ్య తండాలో ఆయన కుమారులు జాటోత్ రాజారాం-స్వరూప,జాటోత్ తుకారం-విజయ ల ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని భికు నాయక్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ భికు నాయక్ ఉమ్మడి వెలకట్ట అభివృద్ధికి కృషి చేశాడని, ఆయన చేసిన సేవలను స్థానికులు మరువలేరని గుర్తు చేశారు. ఎంపీటీసీగా ఉమ్మడి గ్రామాన్ని అభివృద్ధి చేశాడని అన్నారు. కుటుంబ సభ్యులు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్,ఆ గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ శారద రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,గాంధీ నాయక్, కాలు నాయక్,కుర్ర శ్రీనివాస్, ఎస్ కె.అంకూస్, బత్తుల యాకయ్య, జనార్ధన్ రాజు, రాయిశెట్టి వెంకన్న, స్వామి నాయక్,జాటోత్ సురేష్, కుటుంబ సభ్యులు జాటోత్ టీకు నాయక్,ధరావత్ సుజాత రామచందర్,గుగులోత్ సునీత నెహ్రూ నాయక్,ప్రతాప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో మహబూబ్నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వంద కోట్ల బిజినెస్ సెలబ్రేషన్స్

- సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్31:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణ పరిధిలో గల మహబూబ్నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 100 కోట్ల టర్న్ అవర్ చేసిన శుభ సందర్భంగా ఆ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యవసాయదారులకు బ్యాంకు ఇస్తున్న రుణాల విషయంలో అద్భుతమైన ప్రగతి కనబరిచిందని, రైతులకు ఎన్నో రకాలుగా సేవలు అందిస్తుందని, కేవలం రైతుల కోసమే పక్షాన నిలబడ్డ ఏకక బ్యాంకు అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్స్ మేకగూడ పిఎసిఎస్ చైర్మన్ మంజులా రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్స్ షాద్ నగర్ పిఎసిఎస్ చైర్మన్ బక్కన యాదవ్,పిఎసిఎస్ చైర్మన్స్ దామోదర్ రెడ్డి, గొల్లపల్లి అశోక్, జగదీశ్వర్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పద్మారావు, పిఎసిఎస్ డైరెక్టర్స్ జితేందర్ రెడ్డి, చక్రం రెడ్డి మరియు నోడల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ దినోత్సవ శుభవేళ... అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

- అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ గావించిన కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్31:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక శివమారుతి అయ్యప్ప గీత అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరుగుతుంది. అత్యంత కఠిన నిష్టతో, స్వామివారిని ఆరాధించి ప్రతినిత్యము పూజలు చేస్తూ, ప్రతి మండల పూజలలో పాల్గొంటూ అయ్యప్ప స్వామి ఆరాధిస్తూ శబరిమలకు వెళ్లి వచ్చేంతవరకు స్వామిని సేవిస్తూ ఉండే అయ్యప్ప స్వాములకు ఒకరోజున బిక్ష ఏర్పాటు చేయడం అత్యంత పుణ్యఫలం మరియు సంతోషకరం. అలాంటి అయ్యప్ప స్వాములు అన్నా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఈరోజు తమ వివాహ దినోత్సవ సందర్భంగా స్థానిక శివమారుతి అయ్యప్ప గీత మందిరంలో కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డిలు నిర్వహించారు. అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమంలో అశేష అయ్యప్ప భక్తజన సందోహంతో పాటు, పలువురు నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రజలు వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి



- తొర్రూర్ డిఎస్పీ కె.కృష్ణ కిషోర్
- డిఎస్పీ కె.కృష్ణ కిషోర్‌ని కలిసిన తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ) డిసెంబర్ 31:** కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రజలు వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని తొర్రూర్ డిఎస్పీ కె.కృష్ణ కిషోర్ అన్నారు.తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో డిసెంబర్ 31 సందర్భంగా మంగళవారం డిఎస్పీ కె.కృష్ణ కిషోర్ ని మర్యాదపూర్వక కలిసి అడ్వాన్స్ ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలను తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ డిఎస్పి కె కృష్ణ కిషోర్ కి డివిజన్ ప్రజలకు తెలియజేశారు.ఈ సంధ్బంగా'డిఎస్పి కె కృష్ణ కిషోర్ మాట్లాడుతూ....తొర్రూర్ డివిజన్ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నెక్కొండలో ఆంధ్రప్రభ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఆంధ్రప్రభ 2025 క్యాలెండర్ ను టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి , నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఆవుల శ్రీనివాస్, అడ్వకేట్ లావుడ్య తిరుమల్, రాచకొండ రఘు, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ పాల్గొన్నారు.

## చిన్నారున్ని ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 31:** నెక్కొండ మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో నెక్కొండ గ్రామపంచాయతీ ఈవో సదానందం దంపతుల కుమారుడు కార్తీక్ మొదటి పుట్టినరోజు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, లావుడియా తిరుమల్ చౌహాన్, మొగిలి వెంకట్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారిగా నీల రవీందర్



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్31:** రంగా రెడ్డి జిల్లా యువజన సంఘం కోశాధికారి గా షాద్ నగర్ కు చెందిన సామాజిక వేత్త నీల రవీందర్ నియమించడం జరిగింది సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని నీల రవీందర్ కు ఈ పదవి రావడం సంతోషించదగ్గ విషయమని పలువురు కొనియాడారు ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ అమ్రావాది లక్ష్మీనారాయణ కి మరియు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ కి నీల రవీందర్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.